క్లుప్తంగా

సమస్యలు పరిష్కరిస్తా

● ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల: పట్టణ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు హైదరాబాద్‌లో ఎమ్మెల్యేని కలిసి మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను వివరించారు. త్వరలోనే వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజు, చైతు చౌహాన్, నాయకులు శ్యామ్, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకుంటాం

రాజాపూర్: మండలంలోని గ్రామాల్లో ఉన్న ప్రార్థనా మందిరాలపై ఎవరైనా దాడులకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని రాజాపూర్ ఎస్ఐ రవి తెలిపారు. మంగళవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ఎవరైనా ఇలాంటి ఘటనలకు పాల్పడితే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మొదంపల్లిలో చోటుచేసుకున్న ఘటనలో ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

వాహనాలు తొలగించాలి



జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ప్రభుత్వ శాఖల్లో నడుస్తున్న వన్ ప్లేట్ వాహనాలను తొలగించాలని తెలంగాణ ఫోర్ వీలర్స్ డ్రైవర్స్ హైర్ వెహికిల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా పరిశ్రమల శాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్ ప్లేట్ వాహనాలను వాడడంతో నిరుద్యోగులైన అద్దె వాహనదారులు రోడ్డున పడాల్సి వస్తోందన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అడిషనల్ సెక్రటరీ రమేష్ నాయక్, సభ్యులు ఖదీర్, ఆంజనేయులుగౌడ్, నిరంజన్, తిరుపతి పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు



జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని ఎల్లమ్మ దేవాలయంలో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి దీపోత్సవం, గణపతిపూజ, పంచామృతాభిషేకం, కుంకుమార్చనలు నిర్వహించారు. పూజల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత, వార్డు కౌన్సిలర్ ప్రశాంత్‌రెడ్డి, ఆలయనిర్వాహకుడు గోనెల రాధాకృష్ణ పాల్గొన్నారు. మహిళలు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గాంధీనగర్ కాలనీకి చెందిన వారు ఆలయంలో అన్నదానం చేశారు.

పీయూకు 8 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: గ్రూప్–4 పరీక్షలో ర్యాంకులు సాధించిన ఎనిమిది మంది అభ్యర్థులను పీయూకు కేటాయించగా.. వారి సర్టిఫికెట్లను బుధవారం పరిశీలించనున్నారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు మూడు సెట్ల జిరాక్స్‌లు తీసుకురావాలని వీసీ జీఎన్ శ్రీనివాస్ తెలిపారు. ఎంపికైన వారికి ఇప్పటికే ఫోన్‌ల ద్వారా సమాచారం ఇచ్చామని, అభ్యర్థులు సకాలంలో హాజరై వెరిఫికేషన్ చేయించుకోవాలని సూచించారు.

చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్

కోయిల్‌కొండ: ఉన్నత చదువులు చదువుకున్న వారికే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సూరారం ఉన్నతపాఠశాల హెచ్‌ఎం మిన్హాజుద్దీన్ అన్నారు. సురక్ష పోలీసు కళాజాత బృందం ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, ఫోన్ వాడకం తగ్గించడంపై, మద్యం, డ్రగ్స్‌తో జరిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీసుసిబ్బంది రాములు, జగదీష్ ఉన్నారు.

న్యాయం చేయాలి

మిడ్జిల్: మండలంలోని బోయిన్‌పల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 94ఆ2లో 1–19 ఎకరాల భూమిని తన ప్రమేయం లేకుండా ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసినవారిపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతు తాడెం చెన్నయ్య మంగళవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. తన సంతకాన్ని ఫోర్జరీ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈవిషయంపై తహసీల్దార్ రాజును వివరణ కోరగా సంబంధిత రైతు సెప్టెంబర్ 26న బోయిన్‌పల్లికి చెందిన విష్ణువర్ధన్ అనే వ్యక్తికి జీపీఏ చేసినట్లు, అతను దాని ఆధారంతో ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. ఎలాంటి తప్పు జరగలేదని వివరించారు.

దేశాభివృద్ధికి ఇందిరమ్మ కృషి

● టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్
● ఇందిరాగాంధీకి ఘన నివాళి



మహబూబ్‌నగర్: కాంగ్రెస్ కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కొత్వాల్ తదితరులు

స్టేషన్ మహబూబ్‌నగర్: దేశాభివృద్ధికి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎనలేని కృషి చేశారని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. మంగళవారం ఇందిరమ్మ జయంతిని పురస్కరించుకొని క్లాక్‌టవర్‌లో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కొత్వాల్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, నాయకులు చంద్రకుమార్‌గౌడ్, ఎన్‌పీ వెంకటేశ్, సీజే బెనహర్, జహీర్ అఖ్తర్, సిరాజ్‌ఖాద్రీ, సాయిబాబా పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

మిడ్జిల్: మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని మంగళవారం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ దగ్గర ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు గౌస్, వెంకటేష్‌గౌడ్, పర్వతాలు, ఉస్మాన్, ఆదాం, అశోక్, శివ, బాలయ్య, నర్సింహులుగుప్త, జహీర్ పాల్గొన్నారు.

అడ్డాకుల: కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మె వద్ద ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు తోట శ్రీహరి, నాగిరెడ్డి, సయ్యద్‌షఫీ, శరత్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులు, శేఖర్‌రెడ్డి, జగదీష్, రాములు ఉన్నారు.

చిరస్మరణీయం

జడ్చర్ల: దివంగత ప్రధాని ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయమని మాజీ జెడ్పీటీసీ సభ్యుడు శివకుమార్ అన్నారు. మంగళవారం ఇందిరమ్మ జయంతిని పురస్కరించుకుని సిగ్నల్‌గడ్డపై ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ రాజేందర్‌గౌడ్, మాజీ ఎంపీపీ నిత్యానందం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు మినాజ్, కౌన్సిలర్లు రాజు, చౌహాన్, రమేష్, నాయకులు రవిశంకర్, వెంకటేశం, కృష్ణయ్య పాల్గొన్నారు.

పేదలను ఆదుకున్న ఘనత ..

గండేడ్: ప్రధానిగా ఉంటూ దేశ ఆర్థికవ్యవస్థను చక్కదిద్ది నిరుపేదలను ఆదుకున్న ఘనత ఇందిరమ్మదేనని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి అన్నారు. ఇందిరమ్మ జయంతిని పురస్కరించుకుని మండలంలోని వెన్నాచేడ్ గ్రామంలో ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ సర్పంచ్ గోపాల్, మాజీ ఎంపీటీసీ ఆశన్న, చిన్నయ్య, పులీందర్‌రెడ్డి, వెంకటయ్య, రాములు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: ప్రధానిగా ఇందిరాగాంధీ చేసిన సేవలు మరువలేనివని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ అన్నారు. ఇందిరమ్మ జయంతిని పురస్కరించుకుని మండలంలోని నంచర్ల క్రాస్‌రోడ్డు దగ్గర ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువనాయకుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, ఈసాబ్రసవి, కృష్ణ, నరేష్, కేశవులు, శ్రీశైలం, గుండయ్య పాల్గొన్నారు.

పాతబస్టాండ్ సమీపంలో..

దేవరకద్ర: స్థానిక పాత బస్టాండ్ సమీపంలోని కాంగ్రెస్ జెండా కట్ట వద్ద ఇందిరాగాంధీ చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజిల్‌రెడ్డి, మండల నాయకులు కోన రాజశేఖర్, గోవర్ధన్‌రెడ్డి, జవహర్, రాంపాండు, ఫారూఖ్, శ్రీనివాస్, చంద్రమౌళి పాల్గొన్నారు.



మిడ్జిల్‌లో ..



జడ్చర్లలో నివాళులర్పిస్తున్న నాయకులు



మహమ్మదాబాద్‌లో..



అడ్డాకులలో..

పారదర్శకంగా సమగ్ర సర్వే చేయాలి

జడ్చర్ల: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వేను పారదర్శకంగా చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆమె సర్వేకు సంబంధించిన సూపర్‌వైజర్లతో సమావేశం అయ్యారు. ఇప్పటివరకు చేపట్టిన గణాంకాలను ఆమె పరిశీలించి సమీక్షించారు. ఎన్యుమరేటర్లు చేసిన సర్వే వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలన్నారు. సర్వే ఫారాల్లో కోడ్స్‌ను సక్రమంగా నమోదు చేయాలన్నారు. రెండు రోజుల్లో సర్వేను పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



జడ్చర్లలో సూపర్‌వైజర్లతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



వినతిపత్రం సమర్పిస్తున్న పెన్షనర్లు

హామీలు అమలు చేయాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): పెన్షనర్లకు ప్రభుత్వమిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామదాసు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ డిమాండ్ల సాధన కోసం పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. ఈకుబేర్‌లో పేరుకుపోయిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నరసింహ, నాయకులు కిష్టయ్య, రాములు, హన్మంతు, ఈశ్వరయ్యగౌడ్, రాములు, నరేష్ పాల్గొన్నారు.

పదో రోజు 4,049ఇళ్లలో..

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: జిల్లా కేంద్రంలో పదో రోజు మంగళవారం 4,049 ఇళ్ల వద్దకు 526మంది ఎన్యుమరేటర్లు వెళ్లి ఆయా కుటుంబ యజమానుల నుంచి పూర్తి వివరాలు సేకరించారు. మొత్తం 49వార్డుల పరిధిలోని 78,696 ఇళ్లకు గాను ఇప్పటివరకు 45,098 ఇళ్లను కవర్ చేశారు.

ఊపందుకున్న సర్వే

నవాబుపేట: సమగ్ర కుటుంబ సర్వే మండలంలో ఊపందుకుంది. ఎన్యుమరేటర్లు రోజుకు పది ఇళ్లకు తగ్గకుండా సర్వే చేస్తున్నారు. మంగళవారం మండలంలో 1325 ఇళ్లను సర్వే చేశారు. మొత్తం 13815 ఇళ్లకుగానూ నేటికీ 11595 ఇళ్ల సర్వే పూర్తిచేసినట్లు తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ జయరాంనాయక్, బద్రు నాయక్ తెలిపారు. సర్వేలో మొత్తం 108మంది సిబ్బంది పాల్గొంటున్నారు. ఇంకా 2220ఇళ్లను సర్వే చేయాల్సి ఉంది.

అధికారుల తప్పిదం.. రైతన్నల ఆగ్రహం

హన్వాడ: అధికారులు చేసిన తప్పుతో అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక ఎఫ్ఏసీఎస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం సేకరణ కేంద్రం వద్ద వారు నిరసన తెలిపారు. 17శాతానికి బదులు 14శాతం తేమతో ఉన్న వరి ధాన్యం కొనుగోలుపై వారు ఆగ్రహించారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ కిష్యానాయక్, డీటీ వెంకటేశ్వరావు అక్కడికి వెళ్లి సముదాయించే ప్రయత్నించారు. వరి కొనుగోలు కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో 17శాతంతో వరి కొనుగోలు చేయాలని స్పష్టంగా రాసిన అక్షరాలను తుడిచి 14శాతం తేమతో వరి కొనుగోలు చేస్తుండడాన్ని రైతులు తప్పుబట్టారు. ఈవిషయాన్ని తహసీల్దార్ ఫోన్‌లో డీఎస్‌ఓకు వివరించారు. మొత్తానికి తహసీల్దార్ ఈవిషయంపై రైతులను సముదాయించడంతో సమస్య సద్దుమణిగింది. ఈసందర్భంగా 10మంది రైతులకు వరి ధాన్యం కొనుగోలుకు టోకెన్లను జారీచేశారు.

కార్మికసంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

మహబూబ్‌నగర్ న్యూటౌన్: ఆర్టీసీలో కార్మిక సంఘాలపై విధించిన ఆంక్షలను ఎత్తివేసి తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి కురుమూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. 2019 డిసెంబర్ నెల నుంచి ఆర్టీసీ యాజమాన్యం కార్మిక సంఘాలపై ఆంక్షలు విధించి కార్మికుల హక్కులను కాలరాస్తుందని ఆరోపించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అసిస్టెంట్ మేనేజర్ జయరాజుకు అందజేశారు.

చెన్నకేశవుడి సన్నిధిలో ఎమ్మెల్సీ సురభివాణిదేవి

జడ్చర్ల టౌన్: మండలంలోని గంగాపురం లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయాన్ని దివంగత పీవీ నర్సింహారావు కూతురు, ఎమ్మెల్సీ సురభివాణి దర్శించుకున్నారు. ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు చేశారు. ఆమెకు స్థానిక నాయకులు స్వాగతం పలికారు. మళాయాళస్వామి లక్ష్మీనారాయణ ఆశ్రమాన్ని ఆమె సందర్శించారు.

ఝాన్సీలక్ష్మీబాయికి ఘన నివాళి

జడ్చర్ల టౌన్: ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా అనురాగిణి ఆశ్రమంలో సంస్కారభారతి ఆధ్వర్యంలో సోమవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో సరస్వతి శిశుమందిరంలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

వేతనం కాజేతపై విచారణ



విచారణ చేస్తున్న అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

భూత్పూర్: ఆశ వర్కర్ సునీత విధులు నిర్వర్తించకపోయినా వేతనం అందజేతపై ఈనెల 14న వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలపై డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.శ్రీధర్‌రెడ్డి విచారణ చేపట్టారు. మంగళవారం సాయంత్రం పీహెచ్‌సీలో మండల వైద్యాధికారి డా.అబ్దుల్‌రబ్, సీహెచ్‌వో ఆయూబ్‌ఖాన్, ఏఎన్‌ఎంలు, వర్కర్లతో వేర్వేరుగా విచారణ నిర్వహించారు. పత్రికల్లో వచ్చిన కథనాలపై జిల్లా కలెక్టర్ స్పందించి డీఎంహెచ్‌వోకు ఆదేశించడంతో విచారణ చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఆశ వర్కర్ దైవదర్శనానికి వెళ్లగా అందుబాటులో లేదు. ఆమెవచ్చాక విచారించి నివేదికను అధికారులకు అందజేస్తామన్నారు.

మాజీ ఎమ్మెల్యేను కలిసిన చైర్‌పర్సన్



లక్ష్మారెడ్డిని కలిసిన చైర్‌పర్సన్ పుష్పలత తదితరులు

జడ్చర్ల: నూతన చైర్‌పర్సన్ పుష్పలత బీఆర్‌ఎస్ కౌన్సిలర్లతో కలిసి హైదరాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిశారు. చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించడంపై ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జ్యోతి, ప్రశాంత్‌రెడ్డి, నందకిషోర్, మహేష్, దేవ, ఉమాగౌడ్, రఘు, శశికిరణ్ పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుద్ధ్యం పనులు

చిన్నచింతకుంట: కురుమూర్తి స్వామి జాతరలో మంగళవారం అధికారులు పారిశుద్ధ్యం పనులు ముమ్మరంగా చేపట్టారు. స్వామి వారి ఆలయ పరిసరాలతో పాటు జాతర మైదానంలోని కోనేరు, అన్నదాన సత్రాలు, స్వీట్లు, గాజుల దుకాణాలు పరిసరాల్లో పారిశుద్ధ్యం పనులు చేపట్టారు. ఎప్పటికప్పుడు చెత్త చెదారం లేకుండా చూస్తున్నారు. అక్కడక్కడ బ్లీచింగ్ పౌడర్ చల్లారు.

పీహెచ్‌డీ సెల్ కన్వీనర్‌గా కిషోర్



కిషోర్‌కు నియామకపత్రం అందజేస్తున్న వీసీ జీఎన్ శ్రీనివాస్ తదితరులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీ పీహెచ్‌డీ సెల్ కన్వీనర్‌గా మైక్రో బయోలజీ అసోసియేట్ ప్రొఫెసర్ కిషోర్‌ను నియమిస్తూ పీయూ వీసీ జీఎన్ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు ఈసెల్ ద్వారా రీసెర్చ్ స్కాలర్స్ కోర్సు వర్కు, పరిశోధనలు, పరిశోధన పత్రాల సమర్పణ వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నారు. కిషోర్‌కు వీసీ జీఎన్ శ్రీనివాస్, రిజిస్ట్రార్ చెన్నప్ప నియామక పత్రాన్ని అందజేశారు.

సత్యసాయి జయంతి ఉత్సవాలు ప్రారంభం



ఏరియా ఆస్పత్రిలో పండ్ల పంపిణీ

జడ్చర్ల టౌన్: పట్టణంలోని సాయిమందిరంలో సత్యసాయిబాబా 99వ జయంతోత్సవాలు మంగళవారం ప్రారంభం అయ్యాయి. ఈనెల 23వరకు జరిగే ఈ వేడుకల్లో మొదటిరోజున మహిళా దినోత్సవం నిర్వహించారు. ఓంకారంతో ఉత్సవాలు ప్రారంభించి సుప్రభాతసేవ, నగరసంకీర్తనలు చేసి మిడ్జిల్ మండలం అయ్యవారిపల్లిలో గ్రామదర్శినిలో పాల్గొన్నారు. ఉదయం 7గంటలకు ఏరియా ఆస్పత్రి సందర్శించి రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం సత్యేశ్వర ఆశ్రమంలో మానసిక దివ్యాంగులకు అన్నదాన ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం కుంకుమార్చ, మహిళలచే స్టడీసర్కిల్, 99వజయంతి పురస్కరించుకుని 99నిమిషాల పాటు సాయి భజనలు ఆలపించారు. బుధవారం ఉదయం బోయిలకుంట గ్రామదర్శిని, 10గంటలకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు సత్యసాయిసేవాసమితి కన్వీనర్ రామకృష్ణ తెలిపారు.

కరాటేలో ‘చైతన్య’ విద్యార్థుల ప్రతిభ

మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా కేంద్రంలో జరిగిన ఇంటర్ స్టేట్ కరాటే చాంపియన్‌షిప్‌లో స్థానిక చైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి పతకాలు సాధించినట్లు కరస్పాండెంట్ వెంకటేశ్వరాచారి, ప్రిన్సిపాల్ అనిరుధ్ నటరాజన్‌గౌడ్ తెలిపారు. ఆయా విభాగాల్లో జహక్ ఉల్లాఖ్ , మహ్మద్ షారోజ్ ప్రథమ స్థానాల్లో నిలిచి పతకాలు దక్కించుకున్నారు. మంగళవారం పాఠశాలలో విద్యార్థులను వారు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల డీన్ నీలేష్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శారద, కరాటే మాస్టర్ రవినాయక్ పాల్గొన్నారు.

సబ్‌సెంటర్ వైద్యుడిగా వెంకటేష్



గండేడ్: మండలంలోని వెన్నాచెడ్ సబ్‌సెంటర్ వైద్యుడిగా వెంకటేష్ మంగళవారం నియమితులయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న అనిత తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఇక్కడ ఖాళీగా ఉన్న స్థానంలో శిక్షణ లో ఉన్న వైద్యుడు వెంకటేష్‌ని నియమించారు.

ఇంటర్నేషనల్ మెన్స్‌డే సంబురాలు

జడ్చర్ల టౌన్: పట్టణంలోని బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ మెన్స్‌డే సంబురాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల స్టాఫ్ క్లబ్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సౌజన్యంతో నిర్వహించిన వేడుకల్లో ఐక్యూఏసి కో ఆర్డినేటర్ ఇన్నారెడ్డి మాట్లాడారు. స్టాఫ్‌క్లబ్ కోఆర్డినేటర్ పుష్పలత మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థలో స్త్రీసాధికారత సాధించటంలో పురుషుడి తోడ్పాటు ఉంటుందన్నారు. అధ్యాపకులు నర్సింహులు, ప్రవీణ్‌కుమార్, సతీష్‌రెడ్డి, సురయజబీన్, వెంకటయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

నర్సింహులుకు ఉత్తమ అవార్డు

నవాబుపేట: స్థానిక పంచాయతీ కార్యాలయంలో కార్మికుడిగా పనిచేస్తున్న నర్సింహులుకు పారిశుద్ధ్య కార్యక్రమాల్లో ఉత్తమ అవార్డు లభించింది. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ విజయేందిర బోయి అవార్డును అందించారు. అవార్డు గ్రహీతను మండల కేంద్రంలో పంచాయతీ సిబ్బంది లక్ష్మయ్య, నాయకులు లింగం, రాజేష్, నర్సింహులు, వెంకటయ్య, బాలయ్య సన్మానించారు.

పారిశుద్ధ్య కార్మికుడికి అభినందనలు

రాజాపూర్: మండలంలోని రంగారెడ్డిగూడకి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు బైరమోని నర్సింలును మంగళవారం కలెక్టర్ విజయేందిర బోయి ప్రశంసించారు. ఐదేళ్లుగా గ్రామంలో పారిశుద్ధ్యం లోపించకుండా విధులను నిర్వహించిన అతడిని గ్రామస్తులు అభినందించారు.

నేడు ‘చలో లగచర్ల’

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బుధవారం చలో లగచర్ల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ నాయక్, కార్యదర్శి రవినాయక్ మంగళవాఆరం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయ లబ్ధి కోసమే రైతులను బలి చేస్తున్నాయన్నారు. న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ‘చలో లగచర్ల’ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బంజారా యువకులు, విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

ఉపాధ్యాయులకు సన్మానం

గండేడ్: పంచాంగల్‌తండాలో డీఎస్‌టీ ప్రాథమిక పాఠశాలలో 13ఏళ్లుగా పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను స్థానికులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ కాంత్, ఉపాధ్యాయుడు రవిని పూలమాలతో సత్కరించారు. మాజీ సర్పంచ్ రాజునాయక్, మాజీ ఉపసర్పంచ్ ప్రభునాయక్, పంచా యతీ కార్యదర్శి స్వాతి, ఉపాధ్యాయుడు కృష్ణయ్య, వార్డుసభ్యులు లలిత, హేమ్లానాయక్, హజ్యనాయక్, గేమ్యానాయక్ పాల్గొన్నారు.